

శంకరమఠం మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి

కాంగ్రెస్‌కు ఓటేసి తెలంగాణ రుణం తీర్చుకుందాం..

అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి

- పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం
- ఆరు గ్యారంటీలకు విశేష స్పందన

నల్లకుంట: తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు చర్యలు తీసుకున్న సోనియా గాంధీకి కృతజ్ఞతగా కాంగ్రెస్‌కు ఓటేసి ఆ తల్లి రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సి. రోహిణ్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన నల్లకుంట శంకరమఠం మార్కెట్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. హరినాథ్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి తన విజయానికి సహకారం అందించాలని కోరారు. దివంగత నేత వైఎస్సార్ అభిమానిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేస్తానని హరినాథ్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన శంకరమఠం మార్కెట్‌లో వ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను వివరించి, హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. అందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. పలువురు కుల సంఘం నాయకులు రోహిణ్ రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నారాయణగూడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దిడ్డి రాంబాబు

కాంగ్రెస్‌ను గెలిపించుకుంటాం

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణ్ రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. నియోజకవర్గంలో గత 20 ఏళ్లుగా అంబర్‌పేటకు ప్రతినిధ్యం లేదని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు. ఆ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

కాచిగూడ: ఈ సారి ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం కాచిగూడ డివిజన్ నారాయణగూడ, లింగంపల్లి, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

నేడు...కర్ణాటక డిప్యూటీ సీఎం రోడ్‌షో

కాంగ్రెస్ అభ్యర్థి సి.రోహిణ్ రెడ్డికి మద్దతుగా కర్ణాటక డిప్యూటీ సీఎం డికె. శివకుమార్ రోడ్‌షో నిర్వహించనున్నారు. కాచిగూడ మోతీ మార్కెట్ నుంచి నింబోలి అడ్డ, చప్పల్ బజార్, లింగంపల్లి చౌరస్తా, రాఘవేంద్ర స్వామి ఆలయం, బర్కత్‌పురల్లో రోడ్‌షో జరగనున్నట్లు ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటు.. వర్గీకరణకు చేటు



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎస్సీ వర్గీకరణకు మాదిగలు మరింత దూరమవుతారని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. గురువారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. వారికి ఓటు ద్వారానే సమాధానం చెప్పాలని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 60 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాదిగల చిరకాల స్వప్నం అయిన ఎస్సీ వర్గీకరణ విషయంలో స్పష్టత ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికి వర్గీకరణ చేయకపోగా మాదిగ బిడ్డలను గాంధీ భవన్ సాక్షిగా పొట్టనపెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని మాదిగలు బహిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సైతం ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని ప్రకటించని రాహుల్‌గాంధీ, రేవంత్ రెడ్డి మరోమారు మాదిగలను మోసం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. జీవన్, డి.శ్రీకాంత్, ఎల్.నాగరాజు, సురేష్, శ్రీనివాస్, రాజు, శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ముఠా గోపాల్ గెలుపు ఖాయం



బాగ్‌లింగంపల్లిలో ప్రచారం చేస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ప్రజలంతా ఓటు వేసి గెలిపించాలని రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని లంబాడి తాండా, ఎల్ఐజీ, హెచ్ఐజీ, ఎంఐజీ, శ్రీరామ్‌నగర్ బస్తీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపు ఖాయమన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనను గెలిపిస్తాయన్నారు. ముషీరాబాద్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత ముఠా గోపాల్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్లూ, ఆర్.మోజెస్, ఎం.దామోదర్‌రెడ్డి, కిషన్‌రావు, కళ్యాణ్‌నాయక్, వి.నాగభూషణం, శైలజమోహన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు శుభాకాంక్షలు



ముషీరాబాద్: బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్‌రావుకు గురువారం ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో పార్టీలో పని చేస్తూ పేదలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించినట్లు ఎంఎన్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు అరుణ, జయేందర్‌బాబు, యాదగిరిగౌడ్

చిక్కడపల్లి: నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, జానకి సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ బీజేపీ, సీనియర్ నాయకులు అరుణ, జయేందర్‌బాబు, బి.యాదగిరిగౌడ్, ఇతర నేతలు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో జోష్..

- రేవంత్ రోడ్‌షోకు విశేష స్పందన
- పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- సభ ముగిసినా వస్తూనే ఉన్న జనం



అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి



జోరు వానలో గొడుగులు వేసుకుని రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న ప్రజలు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి నిర్వహించిన రోడ్ షో నూతనోత్సాహాన్ని నింపింది. ఒక వైపు జోరున వర్షం కురుస్తుండడంతో సభ విజయవంతం అవుతుందా లేదా అని స్థానిక నేతలు భయాందోళనకు లోనయ్యారు. అయితే వారి అంచనాకు మించి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలు హాజరుకావడంతో పార్టీ నాయకులు ఆనందంలో మునిగిపోయారు. రేవంత్‌రెడ్డి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద యువకులు వందలాది మంది స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా గాంధీనగర్, భోలక్‌పూర్ మీదుగా సాగర్‌లాల్ ఆసుపత్రి, దాయార మార్కెట్ నుంచి రాంనగర్ చౌరస్తాకు వచ్చారు. అప్పటికే వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలు ఆయన రాక కోసం వేచి ఉన్న ప్రజలు హర్షధ్వానాలతో ఘన స్వాగతం పలికారు. రేవంత్‌రెడ్డి అంజన్‌కుమార్‌యాదవ్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ డిసెంబర్ 9న ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అంజన్‌కుమార్‌యాదవ్ కీలక పాత్ర పోషిస్తారని చెప్పడంతో సభికులంతా హర్షం వ్యక్తం చేస్తూ ఈలలు, చప్పట్లు కొట్టారు. అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంజన్‌కుమార్‌యాదవ్ తప్పకుండా మంత్రి అవుతారనే సంకేతాలను పరోక్షంగా రేవంత్‌రెడ్డి పంపడంతో అంజన్ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు ఆనందపడుతూ ఆయన విజయం కోసం రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను ఓడిస్తే ఆరు గ్యారంటీ పథకాలు వస్తాయంటూ చెప్పిన ప్రతిసారీ ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. రేవంత్‌రెడ్డి రోడ్ షో విజయవంతం కోసం అంజన్ కుమారులైన అనిల్‌కుమార్‌యాదవ్, అరవింద్‌కుమార్‌యాదవ్ గత రెండు రోజులుగా పక్కాగా ప్లాన్ చేసి భారీ సంఖ్యలో యువకులను సమీకరించారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న యువకులు

నేడు డీకే శివకుమార్ ప్రచారం

ఇప్పటికే స్పీడ్ పెంచిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఆ స్పీడ్‌ను మరింత పెంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నెల 25న ముషీరాబాద్‌లో ప్రచారం నిర్వహించేందుకు డి.కె.శివకుమార్‌ను ఆహ్వానిస్తున్నారు. వైఎస్ఆర్ పార్కు వద్ద జరిగే మహిళా మీటింగ్‌లో డీకే శివకుమార్ ప్రసంగించే అవకాశం ఉంది.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్



శంకర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్


అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. గత ఐదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ తరుపున తాను ఎమ్మెల్యేగా ప్రతినిధ్యం వహించి అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రతి గడపకు తీసుకువెళ్లానన్నారు. గురువారం గోల్నాక డివిజన్ శంకర్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేరు పేరునా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయడం మార్చిపోవద్దని ఓటర్లను కోరారు. లబ్దిదారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ అన్నా మీ సహాయాన్ని మార్చిపోమంటూ గుర్తు చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు రెట్టింపు అవుతాయని ఓటర్లకు హామీ ఇచ్చారు.



గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి ప్రచారం చేస్తున్న కాలేరు పద్మ

బీఆర్ఎస్ పథకాలు పేదలకు వరం

కాచిగూడ: బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు పేదకు వరం లాంటివని బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్ అన్నారు గురువారం బీఆర్ఎస్ అంబర్‌పేట అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు మద్దతుగా కాచిగూడ డివిజన్ లింగంపల్లిలో పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అబద్దాలు చెబుతూ ఓట్లు దండుకునే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నందున ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, శాంతి శ్రీశైలం, ప్రతిభ, రాజేష్, మహేష్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.



లింగంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎర్ర భీష్మదేవ్

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

కాచిగూడ: ఆర్టీసీ ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి ఆర్టీసీ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈ నెల 24న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను సెల్: 9000406069లో సంప్రదించాలని కోరారు.

25న నడ్డా రోడ్ షో

ముషీరాబాద్: బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పూస రాజుకు మద్దతుగా జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా ఈ నెల 25న సాయంత్రం కల్పన థియేటర్ చౌరస్తా నుంచి అశోక్‌నగర్ చౌరస్తా వరకు గాంధీనగర్ మీదుగా నిర్వహించనున్న రోడ్ షోను విజయవంతం చేయాలని బీజేవైఎం ముషీరాబాద్ కోకన్వీనర్ శ్యామ్ అన్నారు. గురువారం అడిక్‌మెట్ డివిజన్ ఎన్నికల కార్యాలయంలో రోడ్‌షో వివరాలు వెల్లడించారు. నాయకులు అరవింద్, ధీరజ్, శ్రీను, వంశీ, శేఖర్, రాము, శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌కు సేవాభారతి అవార్డు



కాచిగూడ: బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన జొర్రిగల శ్రీధర్ అందిస్తున్న సామాజిక సేవలను గుర్తించి శిఖరం ఆర్ట్ థియేటర్స్, ఉజ్వల కల్చరల్ ఆర్గనైజేషన్ సంస్థలు సంయుక్తంగా ఆయనకు సేవా భారతి నేషనల్ అవార్డును అందజేశాయి. ఈ సందర్భంగా గురువారం బర్కత్‌పురలో ఆయన మాట్లాడుతూ తాను అందించిన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు శ్రీధర్‌ను అభినందించారు.

ఆరు గ్యారంటీలే గెలిపిస్తాయి..

- తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- మహారాష్ట్ర మాజీ మంత్రి విశ్వజిత్‌కదం
- ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం




మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ మంత్రి విశ్వజిత్‌కదం

ముషీరాబాద్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర మాజీ మంత్రి విశ్వజిత్‌కదం అన్నారు. గురువారం భోలక్‌పూర్ డివిజన్, ఇందిరానగర్‌లో కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షులు మేడి సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో విశ్వజిత్‌కదం, కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్, మహారాష్ట్ర ఎమ్మెల్యే కునాల్‌చౌదరి, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, అమర్‌ప్రీత్‌సింగ్ లల్లూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకురాలు శ్వేత తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం విశ్వజిత్‌కదం మాట్లాడుతూ కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కుంభకోణాలు, కుటుంబ పాలనకు విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కర్ణాటకలో తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలు తమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణలోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. వాజిద్ హుస్సేన్, నాయకులు ప్రఫూల్‌రాంరెడ్డి, సంగపాక వెంకట్, జఫీర్, నియాజ్, రహీంమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే బీసీల మద్దతు

కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీసీ డిక్లరేషన్ ప్రకటించాక రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం బాపూజీ నగర్‌లో పట్నం విజయ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అంజన్‌కుమార్‌యాదవ్ ఆరు గ్యారంటీల కరపత్రాలను ముదిరాజ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ముషీరాబాద్ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌యాదవ్‌ను పట్నం విజయ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ ముషీరాబాద్ సంఘం నాయకులు లింగం ముదిరాజ్, రామకృష్ణ, శ్రీనివాస్‌ముదిరాజ్, కృష్ణ, తరుణ్, సి.హెచ్.రాజు, మహిళా కమిటి అధ్యక్ష, కార్యదర్శులు దీపికాముదిరాజ్, అశ్విని, సంగీత తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్

ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తా

ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా



మాట్లాడుతున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ పరిధి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని బీఆర్ఎస్ ముషీరాబాద్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. గురువారం భోలక్‌పూర్ బీఆర్ఎస్ ఎన్నికల పార్టీ కార్యాలయంలో డివిజన్ పోలింగ్ బూత్ నాయకుల సమావేశంలో మాట్లాడారు... నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు రూ.18 లక్షలకు పైగా ప్రజలు ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందారని, వారి మద్దతు తనకే ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్నికలప్పుడే ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనకు ఓటు వేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌ను ఓటు వేసేలా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జీలు పరుశురాం, బల్వీర్, నాయకులు బాబర్, జునేద్‌బాగ్దాదీ, రహమత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ముఠా గోపాల్‌ను గెలిపించండి:

ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ రెండో విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. గురువారం ముషీరాబాద్ బాపూజీ నగర్‌లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఠా గోపాల్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఇలాంటి నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి మద్దతు కూడగట్టారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్‌ప్రసాద్, ఆకుల అరుణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు బల్ల ప్రశాంత్, నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ముఠా జైసింహ

గంగపుత్రులు సంఘటితం కావాలి



వేడుకల్లో పాల్గొన్న రాంనగర్ గంగపుత్ర సంఘం నాయకులు

ముషీరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా గంగపుత్రులు సంఘటితం కావాలని, తద్వారానే రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత బలోపేతం అవుతామని రాంనగర్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు కనుగుల వెంకటేష్ అన్నారు. రాంనగర్ గంగపుత్ర సంఘం 12వ వార్షికోత్సవ వేడుకలు ముషీరాబాద్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హైదరాబాద్ జిల్లా ఫిషరీస్ చైర్ పర్సన్ కొప్పు పద్మ, వైస్ చైర్మన్ బి.వినోద్‌కుమార్, ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూస రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వారు తమ శక్తిని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. రాంనగర్ గంగపుత్ర సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఏరువా కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కొలను శ్రీనివాస్, నాగుల రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూస మహేష్, ఐసి సభ్యులు తాత శ్రీనివాస్, కొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ పార్టీలనే నమ్ముకుందాం



మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: ఎన్నికల సమయంలో బీసీలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నాయని, ఆయా పార్టీలను నమ్ముకుంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రస్తుతం అధికారంలో ఉన్నా బీసీలకు చేసిందేమీ లేదని.. అలాంటి పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చెబుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ తనను తాను బీసీ అని చెప్పుకుంటున్నారని, కానీ బీసీల కోసం ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలు గుర్తుకు వస్తారన్నారు. రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీజేపీ నేతలు బీసీ ముఖ్యమంత్రి అంటే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.

అడిక్‌మెట్‌లో వడివడిగా అభివృద్ధి పనులు



ఆనంద్ నర్సింగ్ హోమ్ గల్లీలో కొనసాగుతున్న మంచినీటి పైపులైన్ పనులు

ముషీరాబాద్: నియోజకవర్గంలో ఒక పక్క ఎన్నికల ప్రచారం హోరెత్తుతుండగా మరోవైపు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు కూడా అంతే వేగంగా అమలవుతుతున్నాయి. అడిక్‌మెట్ డివిజన్‌లోని ఆనంద్ నర్సింగ్ హోమ్ సమీపంలో పలు బస్తీలకు మంచినీటి సరఫరా సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే నూతన పైపులైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. దీంతో పైప్‌లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గురువారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ, బీఆర్ఎస్ నాయకులు పనులను పరిశీలించి వేగవంతంగా పనులను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌కు ఆరెకటికల మద్దతు

కవాడిగూడ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం. అంజన్‌కుమార్ యాదవ్ గెలుపు కోసం ఆరెకటికలంతా కృషి చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలంగాణ ఆరెకటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి తెలిపారు. గురువారం ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆరెకటికలు సమావేశమై కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. నియోజకవర్గంలో ఉన్న దాదాపు 2000 మంది ఆరెకటికలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అంజన్ కుమార్ యాదవ్‌ను గెలిపిస్తామని తెలిపారు.